మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :228 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 17-01-2025 పేజీలు :4 వెల : 2రూ

# ఇది కదా పండగ అంటే..

## తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు అమలు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఇప్పటికే.. మహిళలకు ఉచిత బస్సు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంట్, ఆరోగ్యశ్రీ సాయం రూ.10లక్షలకు పెంపు తదితర వాటిని అమలు చేసింది.. రైతులకు రుణమాఫీ సైతం చేసింది.. అయితే.. మరికొన్ని పథకాలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.. మరికొన్ని రోజుల్లో మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది.. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి ఫీల్డ్ సర్వే తర్వాత.. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు.

రైతు భరోసా..

ఇక రైతు భరోసా కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ నెల 26న సాగుకు అనుకూల భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.12 వేలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దీనిపై అధికారులు సర్వేకు సిద్ధమయ్యారు. ఈనెల 20 వరకు సర్వే జరుగనుంది. సర్వే అనంతరం సాగుకుయోగ్యం కాని భూముల లిస్ట్?ను గ్రామ పంచాయతీల్లో డిస్?ప్లే చేస్తారు. 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం తీసుకుంటారు. జనవరి 26న రైతు భరోసా డబ్బులను అర్హులైన రైతుల ఖాతాలో జమ చేయనున్నారు.

కొత్త రేషన్ కార్డులు..

గణతంత్ర దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. అనంతరం గ్రామసభల్లో జాబితాను ప్రకటించనున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది 12 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సైతం తెలంగాణ ప్రభుత్వం చేయనుంది.. ఇది కూడా జనవరి 26 నుంచి అమలు చేయనుంది..

ఇందిరమ్మ ఇళ్ల పథకం..

అలాగే.. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సైతం ప్రారంభించనుంది.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయింది.. ఇళ్ల లబ్ధిదారులకు పలు విడతల్లో రూ.5లక్షలను ఇవ్వనుంది.


# ఢిల్లీలో రేవంత్ బిజీబిజీ.



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో భేటీ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించారు భూపేంద్ర యాదవ్. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు. స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యంపై ఒప్పందాలతో పాటు పెట్టుబడులపై సింగపూర్ పారిశ్రామికవేత్తలతో చర్చించనుంది సీఎం బృందం. అక్కడి నుంచి ఈ నెల 20న స్విట్జర్లాండ్ వెళ్తారు. దావోస్‌లో జనవరి 20, 21, 22న జరగనున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొని, ప్రముఖ కంపెనీలతో

2లో

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ, జనవరి 16: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రధానంగా ఇస్రోలో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దాదాపు రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రోదసిలోకి మానవుడిని పంపే ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలో వేతన సంఘం చైర్మన్‌ను నియమించనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.



# పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్

**నమస్తే హైదరాబాద్ :** పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన %మీలూ%లపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు రెండు పిటిషన్లు వేసింది. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్, కృష్ణమోహన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గాంధీపై రిట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్.. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు,

2లో

## తెలంగాణ నుంచి మరో పాదయాత్రకు

# రాహుల్ గాంధీ శ్రీకారం.

**నమస్తే హైదరాబాద్ :** మరో పాదయాత్రకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టనున్నారు. "సేవ్ కాన్‌స్టిట్యూషన్ పాదయాత్ర" (సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర) తెలంగాణ నుంచి ఈ యాత్ర ప్రారంభించేలా చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కలిశారు. గణతంత్ర దినోత్సవం నాడు ప్రారంభం కానున్న ఈ పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా వచ్చే నెల మొదటి పక్షం రోజుల పాటు ర్యాలీని ప్లాన్ చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడవలసిన అవసరాన్ని లక్ష్యంగా పెట్టుకుని

2లో



# ముంబై బ్రాండ్ దెబ్బతీయకండి.



**బనమస్తే హైదరాబాద్ :** ¬లీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటన మహారాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో సల్మాన్ ఖాన్ నివాస... కాల్పులు, ఎన్సీపీ నేత బాబా

2లో

# సినిమా స్టైల్‌లో దోపిడీ, షాక్‌కు గురైన జనం!



**నమస్తే హైదరాబాద్ :** కర్నాటకలోని బీదర్‌లో %జమీూ% ఏజెన్సీకి చెందిన సిబ్బంది జిల్లా కలెక్టరేట్ సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో లోడ్ చేయడానికి తమ సెక్యూరిటీ వాహనంలో డబ్బు తీసుకొచ్చారు. ఆ

2లో

# ఢిల్లీలో రేవంత్ బిజీబిజీ.

సంప్రదింపులు జరుపుతారు. గతంలో దావోస్, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో భారీగా పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగిన సీఎం రేవంత్.. ఈ పర్యటనతో తెలంగాణ ఆర్థిక ప్రగతికి మరింత ఊతం కలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్

కడియం శ్రీహరిలపై స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. దీనిపై మాజీమంత్రి హరీష్‌రావు ఢిల్లీ చేరుకుని న్యాయనిపుణులతో చర్చిస్తున్నారు.తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున గెలిచిన ఎమ్మెల్యేల్లో 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరిని అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ హైకోర్ట్ సింగిల్ జడ్జ్ తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ సెక్రెటరీ హైకోర్ట్ ప్రత్యేక బెంచ్‌ని ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్య తీసుకునే అధికారం స్పీకరుకి ఉందని, టైమ్ బౌండ్ ఏమీ లేదని ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ అధిష్టానం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి. కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చెప్పారని.. దీన్ని పరిగణనలోకి తీసుకుని స్పీకర్ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘట్కేసర్ బిజెపి మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా కొమ్మిడి మహిపాల్ రెడ్డి



**ఘట్కేసర్ జనవరి 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా కొమ్మిడి మైపాల్ రెడ్డి ని నియమిస్తున్నట్లుగా మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీధర్ గౌడ్ తెలియజేశారు.

మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను 1994 లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా చేరి, ఏబీవీపీ నాయకుడిగా మండల, జిల్లా స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేస్తూ బిజెపి పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేశానని, మొన్నటివరకు కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సర్టిఫికేషన్ సభ్యుడిగా పనిచేశానని, ఎన్ఎఫ్సీ నగర్ ఉపసర్పంచ్ గా, నిత్యం ప్రజలతో మమేకమై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేసినని తెలిపాడు. తన సేవలను గుర్తించి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందని, పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఘట్కేసర్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ సభ్యులు, ప్రజలతో కలిసి ప్రత్యేక కార్యాచరణ ఆచరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామంలో పారిశుధ్య పనులను పరిశీలించిన కొండల్ రెడ్డి



**పోచారం జనవరి 16 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం వైకుంఠధామం లో పారిశుధ్య పనులను పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. కొండల్ రెడ్డి మాట్లాడుతూ జెసిబి, డోజర్ సహాయం తో ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించడం జారుగుతుందని, అలగే మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, యంనంపేట్, నరపల్లి లలోనీ వైకుంఠధామాలు అతి త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, అకిటి బల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి మరో పాదయాత్రకు రాహుల్ గాంధీ శ్రీకారం.

%రా×జజ% నేతృత్వంలో ఈ పాదయాత్ర సాగనుంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అగౌరవపరిచారంటూ ఈ యాత్ర ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. జనవరి 8న గాంధీభవన్‌లో జరిగిన పిఎసి సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని పరిరక్షించడంపై దృష్టి సారించిన పిఎసి ఏడాది పొడవునా నిరసన కార్యక్రమాన్ని కొనసాగించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ర్యాలీలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొనాలని కోరింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్ సహా రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక భేటీ జరిగింది. రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.బుధవారం జరిగిన సమావేశంలో తెలంగాణ ర్యాలీకి సంబంధించిన వివరాలను ఖరారు చేయాలని కోరింది. అనంతరం మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ ఖమ్మం లేదా సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని, అక్కడ రాహుల్ గాంధీ కీలక ప్రసంగం చేయాలని కోరినట్లు తెలిపారు. నెలాఖరులోగా ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రభుత్వ సంస్థల్లో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. అయితే, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణపై వ్యాఖ్యానించడానికి నిరాకరించిన ఆయన, తుది నిర్ణయం పార్టీ హైకమాండ్, ముఖ్యమంత్రిదేనని పేర్కొన్నారు. టీపీసీసీ నూతన కార్యవర్గం ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ప్రజల్లో చురుగ్గా పని చేసే నాయకులకే డీసీసీ అధ్యక్ష పదవులు వచ్చేలా చూస్తామన్నారు.

# ముంబై బ్రాండ్ దెబ్బతీయకండి.

హత్యోదంతం, ఇప్పుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి జరగడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. ప్రముఖ వ్యక్తుల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్య ప్రజల సంగతేంటని ప్రశ్నించారు. ముంబైలో శాంతి భద్రతలు దిగజారాయంటూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తోసిపుచ్చారు. ముంబయి నగరం సురక్షితం కాదనడం సరికాదన్నారు. ముంబై బ్రాండ్‌ను దెబ్బతీసేలా.. ఇక్కడ శాంతి భద్రతలు క్షీణించాయని రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని అన్నారు. "ఈ ఘటనకు సంబంధించి పోలీసులు పూర్తి సమాచారాన్ని ఇప్పటికే అందించారు. దీని వెనుక ఎలాంటి ఉద్దేశ్యం ఉందో కూడా చెప్పారు. నిందితులు ఎక్కడి నుంచి వచ్చారో కూడా పోలీసులు వెల్లడించారు. పోలీసులు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు" అని దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. దేశంలో ముంబై నగరం అత్యంత సురక్షితమైన మెగాసిటీగా ఫడ్నవీస్ అభివర్ణించారు. ఒక్కోసారి కొన్ని సంఘటనలు జరుగుతాయని.. దీనిని కూడా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరముందని అంగీకరించారు. కానీ ఆ ఘటనలను ప్రస్తావిస్తూ ముంబై నగరంలో భద్రత లేదనడం సరికాదన్నారు. ఇలాంటి ప్రచారం ముంబై ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందన్నారు. ముంబైని మరింత సురక్షితంగా మార్చేందుకు తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు.


# సినిమా స్టైల్‌లో దోపిడీ, షాక్‌కు గురైన జనం!

డబ్బులను %గూవీ%లో పెట్టేందుకు సిద్ధమైన టైమ్‌లో ఈ ఫైరింగ్ జరిగింది. వాహనంలోంచి డబ్బు తీసి %గూవీ% లో డిపాజిట్ చేయడానికి వెళుతుండగా అప్పటికే మాటు వేసి అక్కడున్న ముఠా బైక్‌పై వేగంగా వచ్చి కాల్పులు జరిపింది. ధనాధన్ 6 రౌండ్లు కాల్పులు జరిపారు. టార్గెట్ చేసి చేసిన ఎటాక్‌లో ఇద్దరు సెక్యూరిటీ వాళ్లు స్పాట్‌లోనే చనిపోయారు..

నిందితులు ఎవరు.. ఎక్కడి నుంచి వచ్చి ఎటాక్ చేశారు అంతా మిస్టరీగానే ఉంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులు ఎటువైపు పరారయ్యారో కనిపెట్టేందుకు ట్రై చేస్తున్నారు. చూస్తుంటే ఈ గ్యాంగ్ పక్కాగా రెక్కీ చేసి ఇలా ఎటాక్ చేసినట్టు అర్థమవుతోంది. గన్స్‌తో రావడం, ఎటాక్ చేయడం.. ఆపై డబ్బుతో పారిపోవడం అంతా కళ్లుమూసి తెరిచేలోగా జరిగిపోయింది. నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.నగరం నడిబొడ్డున పట్టపగలు ఈ దోపిడికి పాల్పడటం కలకలం రేపింది. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది ఏటీఎంకు డబ్బులు డెలివరీ చేసేందుకు వచ్చారు. బ్యాంకుకు అనుబంధంగా ఉన్న ఏటీఎం దగ్గర వాహనం ఆగిపోయింది. అనంతరం వచ్చిన దుండగులు వారి ముఖాలపై కారంపొడి చల్లి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సెక్యూరిటీ గార్డు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు ఉన్న సెక్యూరిటీ గార్డు శివ కాశీనాథ్‌కు తీవ్ర గాయాలయ్యారు. అతనూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దొంగలను అడ్డుకునేందుకు స్థానికులు వారిపై రాళ్లు రువ్వినట్లు కూడా సమాచారం. దోపిడీ ముఠా కోసం విచారణ ముమ్మరం చేశామని, త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.


# కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** హొప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిన నేపథ్యములో ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హొఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని , ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం హొఅందేలా అధికారులు కృషి చేయాలనిహొఅన్నారు. నేటి నుండి 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయన్నారు. ఈ హొసదవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సూచించారు.కొత్తగా ఆహార భద్రత కార్డుల(రేషన్) జారీ ప్రక్రియకు సంబంధించిన లబ్దిదారుల దరఖాస్తులపై సర్వే ప్రారంభమవుతుంది. కుల గణన సర్వే దరఖాస్తుల ఆధారంగా రేషన్‌కార్డులు లేని కుటుంబాల జాబితాను తయారు చేశారు. ఈ జాబితా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ప్రభుత్వం పంపించింది. ఇందులో అర్హులైన వారిని గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, సివిల్ సైప్లై అధికారులు ఈ పరిశీలనలో పాల్గొంటారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. ఈనెల 26 నుంచి రేషన్ కార్డుల మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేసింది. రేషన్ కార్డుల అర్హత ప్రమాణాల పరిశీలనకు ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఉపసంఘం నిర్ణయాల ప్రకారమే రేషన్ కార్డుల జారీ జరుగుతుంది. ఇటీవల జరిగిన కుల గణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా సిద్ధం చేశారు.కొత్త ఆహార భద్రత కార్డుల జారీ సంబంధించి విధి విధానాలు ఇలా ఉన్నాయి. కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా జిల్లా కలెక్టర్లు/జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించబడుతుంది. మండల స్థాయిలో ఎంపీడీఓ/యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులు. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు.ముసాయిదా జాబితాను గ్రామసభ లేదా వార్డు సభలో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్





**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి జనవరి 16:** తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత జననాయకుడు ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన మహిళలకు గురువారం బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలందరూ పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని అప్పుడే మహిళకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, తిరుమలగిరి మండలం అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజి రెడ్డి, కొమ్ము జోహార్, పొన్నాల సృజన్,కటకం వెంకటేశ్వర్లు, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు,బొంకూరి రమేష్,బొంకూరు జలంధర్, మల్లెపాక సుమన్, రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జనవరి 16(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (17.01.25) రోజున విద్యుత్ అంతరాయం ఉందని ఏ ఈ యశ్వంత్ కుమార్ తెలిపారు. ఉదయం 10:00 నుండి 11:30 గంటల వరకు , ఘట్కేసర్లో విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘట్కేసర్ టౌన్, బుగ్గనగర్, అంబేద్కర్ నగర్, హెచ్పిసిఎల్, విబిఐటి కాలేజీ ఏరియా. నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం11.00 నుండి 12.30 వరకు పోచారం విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎం ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపూరి కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరానగర్ ఓల్డ్ విలేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# పొలం పనుల్లో హిమాన్షు.. మురిసిపోయిన కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు వ్యవసాయంపై తనకున్న మక్కువను వీలున్నప్పుడల్లా చాటుకుంటూనే ఉంటారు. ఇప్పుడు కేసీఆర్ అడుగుజాడల్లో ఆయన మనువడు కల్వకుంట్ల హిమాన్షు కూడా నడుస్తున్నాడు. హిమాన్షు తీరిక సమయంలో తన తాతయ్యతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో గడుపుతున్నాడు. అచ్చమైన రైతన్నలా పొలం పనులు చేస్తున్నాడు. పార చేతబట్టి పొలంలో చెమట చిందిస్తున్నాడు. హిమాన్ష్ వ్యవసాయ పనుల్లో నిమగ్నంకాగా.. మనవడు చేస్తున్న పొలం పనిని చూసి కేసీఆర్ కూడా మురిసిపోయారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షు తన తాత సూచనలతో తానే స్వయంగా పారతో మట్టి తీసి, ఓ చెట్టును నాటాడు. ఆ చెట్టు చుట్టూ ఎరువును కూడా పోసి మళ్లీ పారతో మట్టిని కప్పాడు. ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన హిమాన్షు.. ఓ సందేశం ఇచ్చాడు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం అని పేర్కొన్నాడు. సహజ వనరులను రక్షించడం, సంరక్షించడం మన బాధ్యత అని హిమాన్షు రావు సందేశమిచ్చాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. హిమాన్షు వ్యవసాయం పట్ల మక్కువ చూపడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు అభినందిస్తున్నారు.



# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌గా భారత్..



సరిగ్గా తొమ్మిదేళ్ల క్రితం భారత ప్రభుత్వం ప్రారంభించిన "స్టార్టప్ ఇండియా" దేశాన్ని 3వ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ (%హ్ఖుతీబజూ జుషీ ూఎర్వఎ%)గా తీర్చిదిద్దింది. వ్యాపార, పారిశ్రామిక రంగాలతో పాటు వివిధ రంగాల్లో సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకొచ్చే యువతను ప్రోత్సహించడం కోసం ఏర్పడిన స్టార్టప్ ఇండియా 2025 జనవరి 16 నాటికి తొమ్మిదేళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని 10వ ఏటలోకి అడుగు పెడుతోంది. ఈ సందర్భంగా జనవరి 16ను కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్టార్టప్ డే (%చీఘ్ఱశీఅఖ్రీ హ్ఖుతీబజూ ఱఖుఎ%)గా పేర్కొంటూ.. తొమ్మిదేళ్ల ప్రయాణంలో అధిగమించిన మైలురాళ్లు, సాధించిన విజయాలను వెల్లడించింది. భారత ప్రభుత్వం "స్టార్టప్ ఇండియా" పేరుతో సరికొత్త ఆలోచనలతో వచ్చే యువతకు ఆర్థిక వనరులు కల్పించడం, వివిధ శాఖల నుంచి అనుమతులు కల్పించడంలో సహకరిస్తూ ప్రోత్సహిస్తూ వచ్చింది. దీనికి తోడు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో ఇంజనీరింగ్, సైన్స్ రంగాల్లో చదువుకున్న యువత కూడా పెద్ద సంఖ్యలో ఉండడం కలిసొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానం కల్గిన మానవ వనరులే భారతదేశానికి ఒక ఆస్తిలా మారాయి. వీటన్నింటికీ మించి ప్రపంచంలోని ఏ ఇతర దేశంతో పోల్చినా సరే ఇక్కడ తక్కువ ఖర్చుతో కంపెనీలను ఏర్పాటు చేయడం, తక్కువ ఖర్చుతోనే మానవ వనరులను పొందగల్గడం భారత్‌లోనే సాధ్యపడుతోంది. ఇవన్నీ ప్రస్తుతం భారత్‌ను స్టార్టప్ ఎకోసిస్టమ్‌లలో 2–3 స్థానాల్లో నిలబెడుతోంది. మొదటి స్థానంలో అమెరికా కొనసాగుతుండగా.. 2–3 స్థానాల్లో భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ అటూ ఇటుగా కొనసాగుతున్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో కెనడా, జెర్మనీ ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (%ణూ××ు%) గణాంకాల ప్రకారం 9 సంవత్సరాల క్రితం భారతదేశంలో కేవలం 500 స్టార్టప్ కంపెనీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు 1.59 లక్షల స్టార్టప్ కంపెనీలు, వాటిలో 100కు పైగా యూనికార్న్ కంపెనీలతో ప్రపంచస్థాయిలో భారతదేశం దూసుకుపోతోంది. ఈ తొమ్మిదేళ్లలో 16 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించిన రంగంగా రికార్డుల్లో నిలిచింది.

## బాధిత కుటుంబాలను పరామర్శించి న పాలకుర్తి ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి చౌడూర్ కడవెండి గ్రామంలోని బాధిత మృతుల కుటుంబాలను గురువారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి మృతి చెందిన చిత్రపటాలకు పూలమాల వేసిన పాలకుర్తి ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి . వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన ఆ కుటుంబాలకు అండగా ఉంటానని ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆపద వస్తే ఆదుకుంటానని కొనియాడారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల బిసి సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, మండల ఎన్ఐసియు అధ్యక్షుడు కొంగారి ఉమేష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

## 18 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కటకటాల్లోకి వెళ్లాల్సిందే

**ఘట్కేసర్ జనవరి 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ లో భాగంగా రెండవ రోజు వివిధ షాపులు పనిచేస్తున్న నలుగురు పిల్లలను రెస్క్యూ చేసి, పనికి పెట్టుకున్న షాపు యజమానులపై చైల్డ్ లేబర్ మరియు జోనల్ జస్టిస్ ప్రకారం కేసు నమోదు చేయడమైనది. నలుగురు పిల్లలను( 3 అబ్బాయిలు, 1 అమ్మాయి) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచగా వారిని షెల్టర్ హోమ్ లకు తరలించారు. సిఐ పరశురాం మాట్లాడుతూ మైనరు బాల బాలికలను ఎవరు పనిలో పెట్టుకోవద్దు. ఎవరైనా షాప్ యజమానులు మైనర్ బాల బాలికలను పనికి పెట్టుకున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 16)**
రోడ్డు ప్రమాదాలపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో నిర్వహించారు.
జిల్లా కలెక్టర్, రోడ్డు రవాణా శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు,
మాదకద్రవ్యాలు,గంజాయి నియంత్రణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు,పారిశుద్ధ్యం, ప్రకృతి వైఫల్యాలు అనే అంశాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి, సూర్యాపేట జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారధి కళాకారులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి,మల్లెపాక శిరీష తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవి లైనప్ చూసారా..

భోళా శంకర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి పూర్తిగా మారిపోతున్నాడు. తనను తాను కొత్తగా చూపించుకోవాలని చూస్తున్నాడు. ఇకపై వయసుకు తగ్గ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించాలని డిసైడ్ అయినట్టు హింట్ ఇస్తున్నాడు. అయినా మన పిచ్చిగానీ.. చిరు డాన్సులని ఇప్పుడు కొత్తగా చూడాలా..? మెగాస్టార్‌లోని మాస్ యాంగిల్ మనకు తెలియనిదా..? అందుకే ఆయనేం చేసినా.. రొటీన్‌గానే అనిపిస్తుంది ఆడియన్స్‌కు. అందుకే ఇప్పుడు మెగాస్టార్ ఇంకాస్త మారిపోతున్నాడు. తోటి హీరోల దారిలోనే ఈయన కూడా వెళ్తానంటున్నారు. మాస్ సినిమాలతో పూనకాలు పుట్టించడం చిరంజీవికి కొత్తేం కాదు.ఆయనలోని మాస్‌ను మరీ ఎక్కువ చూసినందుకేమో గానీ.. ఈ మధ్య చిరంజీవి ఎంచుకుంటున్న కథలు రొటీన్ అవుతున్నాయనే విమర్శలొస్తున్నాయి. మరోవైపు రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి హీరోలు జైలర్, విక్రమ్ అంటూ వయసుకు తగ్గ పాత్రలు చేస్తుంటే.. చిరు ఎందుకు చేయట్లేదనే ప్రశ్నలు కూడా రైజ్ అవుతున్నాయి. రజినీ, కమల్ వరకు ఎందుకు.. అఖండ తర్వాత బాలయ్య థింకింగ్ కూడా మారిపోయింది. వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్‌లోనూ ఏజ్డ్ రోల్ చేసాడు బాలయ్య. అఖండ 2 లైన్‌లో ఉంది.



ఇప్పుడు చిరంజీవి కూడా తోటి హీరోల్లా ఆలోచిస్తున్నారేమో అనిపిస్తుంది. ప్రస్తుతం నటిస్తున్న విశ్వంభర విజువల్ ఎఫెక్ట్స్ బేస్డ్ సినిమా. అలాగే లైన్‌లో ఉన్న శ్రీకాంత్ ఓదెల సినిమాలో ఎక్కువగా మాస్ సంభవం ఉండబోతుంది. ఈ సినిమాలో హీరోయిన్, పాటలు లాంటి రెగ్యులర్ కమర్షియల్ అంశాల కంటే ఎక్కువగా కథపై ఫోకస్ చేస్తున్నాడు ఓదెల.కొత్తగా ప్రయత్నిస్తూనే.. తన స్ట్రెంత్ సినిమాలు కూడా వదలట్లేదు చిరంజీవి. అనిల్ రావిపూడితో త్వరలోనే అల్టిమేట్ ఎంటర్‌టైనర్ ప్లాన్ చేస్తున్నాడు. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదల ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి చిరు లైనప్ మామూలుగా లేదిప్పుడు.

# పాకిస్తాన్ గడ్డపై కాలు మోపనున్న హిట్ మ్యాన్! ఇంతకీ కారణం ఏంటో తెలుసా?



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 క్రికెట్ ప్రపంచానికి మరో అరుదైన క్షణాన్ని అందిస్తోంది. ఈ మెగా ఈవెంట్ ఫిబ్రవరి 19న పాకిస్తాన్‌లో ప్రారంభం కానుంది. 1996 క్రికెట్ వరల్డ్ కప్ తర్వాత పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న తొలి ప్రధాన ఐసీసీ టోర్నమెంట్ ఇదే కావడం విశేషం. అయితే, ఈ ఈవెంట్‌కి ముందే ఆసక్తికర మలుపులు చోటు చేసుకుంటున్నాయి.భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవానికి హాజరవుతూ, పాకిస్తాన్ పర్యటన చేస్తారని సమాచారం. ఇది పాకిస్తాన్‌లో క్రికెట్ పునరుద్ధరణలో కీలక ఘట్టంగా భావించబడుతోంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, ప్రారంభ వేడుకలో అన్ని జట్ల కెప్టెన్లు పాల్గొనాలి, అందులో రోహిత్ కూడా ఉండడం ఖాయమని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. ముఖ్యంగా ఫిబ్రవరి 23న జరగనున్న భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఇక భారత జట్టు ఫైనల్‌కు చేరితే, అది కూడా దుబాయ్‌లోనే నిర్వహిస్తారు. పాకిస్తాన్‌ను ఆతిథ్య దేశంగా మిగిలిన జట్లు కూడా తమదైన స్టైల్‌లో మెరిసేందుకు సిద్ధమవుతున్నాయి.భారతదేశం, పాకిస్తాన్ మధ్య రాజకీయ సంబంధాలు ఎంత విభిన్నంగా ఉన్నా, క్రికెట్ మాత్రం ఈ రెండు జట్లను ఒకే వేదికపైకి తీసుకురావడంలో విజయవంతమవుతోంది. ఈ టోర్నమెంట్ ద్వారానే ప్రపంచం క్రికెట్‌కు మరింత దగ్గరవుతుంది.

# పాలకూరతో పాటు ఇవి తినడం మంచిదేనా ?

మన రోజు తినే భోజనంలో పాలకూర, కరివేపాకు, కొత్తిమీర, మెంతికూర వంటి ఆకుకూరలు ఉంటాయి. వీటిలోని పోషకాల వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అన్ని ఆకుకూరలు కంటే కూడా ముఖ్యంగా పాలకూర తినడాన్ని చాలా మంది ఇష్టపడుతారు. ఎందుకంటే ఇది రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. కానీ పాలకూరతో పాటు కొన్ని తినడం మంచిది కాదంటున్నారు. ఈ ఆకు కూర వండటంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆరోగ్యానికి పాలకూర అవసరం

పాలకూరలో ఐరన్, ప్రోటీన్, విటమిన్ ఏ, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని బలంగా ఉంచడంలో సహాయపడుతాయి. కానీ కొన్ని ఆహార పదార్థాలతో కలిపి పాలకూర తినడం వల్ల అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

పాలకూరతో తినకూడని కాంబినేషన్లు



ఒక మంచి ఆహారంగా భావించే పాలకూరను కొన్ని ఆహారాలతో కలిపి తినడం వల్ల శరీరానికి హాని కలిగే అవకాశం ఉంది. ఇలాంటి కొన్ని ఆహార కాంబినేషన్లు ఇప్పుడు చూద్దాం

నువ్వులు ఎండు నువ్వులతో పాలకూర తినడం వలన జీర్ణకోశ సమస్యలు తలెత్తుతాయి. కడుపులో మంట, మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. ఈ రెండు పదార్థాలు కలిసి శరీరానికి అనుకూలంగా ఉండవు.

చీజ్ చీజ్ పాల నుంచి తయారవుతుంది. ఇది ప్రోటీన్, కొవ్వు, క్యాల్షియంతో నిండిన పదార్థం. అయితే దీనికి సహజంగా జీర్ణక్రియకు అవసరమైన ఫైబర్ లేదా ఇతర పదార్థాలు ఉండవు. పాలకూరలో ఐరన్, కాల్షియం, విటమిన్లతో పాటు పలు పోషకాలు ఉంటాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, పాలకూరలో ఉండే కొన్ని ఆక్సాలేట్స్ అనే పదార్థాలు చీజ్‌లో ఉండే కాల్షియంతో రసాయనిక సంబంధాన్ని కలిగి కొందరికి జీర్ణ సమస్యలు కలిగిస్తాయి. దీని వల్ల మీ శరీరం అవసరమైన పోషకాలను తీసుకోలేకపోతుంది.

పులుపు పండ్లు

పులుపు పండ్లలో ఉన్న సిట్రిక్ ఆసిడ్ పాలకూరలోని ఐరన్‌తో కలిస్తే.. అది శరీరంలో సరిగ్గా ఉపయోగపడకపోవడంతో శరీరంలో ఆమ్ల స్థాయిలు పెరుగుతాయి. ఈ పరిస్థితి మూత్రపిండాలకు ఒత్తిడి పెడుతుంది. అలాగే (%ఖతీఱఅఖుతీఎ స్‌శీఅవం%) వంటి సమస్యలకు దారితీస్తుంది. దీంతో పులుపు పండ్లు, పాలకూరను కలిసి తీసుకోవడం కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అందువల్ల ఈ పండ్లను వేరు వేరు ఆహారంగా తీసుకోవడం మంచిది. చేపలు చేపలు, పాలకూర కలిపి తినడం వల్ల ఆహార పదార్థాల సమతుల్యతలో అసమతుల్యత ఏర్పడుతుంది, ఎందుకంటే చేపలలో ఉండే ప్రోటీన్లు, పాలకూరలో ఉండే ఐరన్, ఆక్సలేట్స్ ఒకదానితో ఒకటి అనుకూలంగా పనికిరావు. ఇది శరీరంలో కొత్త సమస్యలను కలిగించవచ్చు. టీ టీలో ఉన్న టానిన్స్, పాలిఫెనాల్స్ పాలకూరలోని ఐరన్‌ను శరీరంలో శోషించడంలో అడ్డంకిగా మారుతాయి. ఈ కారణంగా పాలకూర తిన్న తర్వాత టీ తాగడం శరీరానికి ఐరన్ శోషణలో అంతరాయం కలిగిస్తుంది. అందువల్ల, పాలకూర తిన్న తర్వాత టీ తాగకపోవడం మంచిది.

పాలకూర తినడంలో జాగ్రత్తలు పాలకూర పోషకాల పరంగా అద్భుతమైనది అయినప్పటికీ.. ఈ పైన చెప్పిన ఆహార పదార్థాలతో కలిపి తినకూడదు. ఈ కాంబినేషన్ల వల్ల శరీరానికి అవసరమైన పోషకాల లభ్యత తగ్గిపోతుంది. అందువల్ల, పాలకూరను తినేటప్పుడు ఇది సరైన పదార్థాలతోనే కలపాలని గుర్తుంచుకోండి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 17-01-25 (4).pmd 4 1/16/2025, 11:52 PM